




19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 20 జనవరి 2026 పేజీలు 11


## గోపాల్‌పూర్‌లో నాలుగు ఎకరాల

# చెరుకు పంటకు నిప్పు



- లక్షల్లో రైతుకు నష్టం... లబోదిబో మంటున్న రైతు
- ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 19):** గుర్తు తెలియని వ్యక్తులు చెరుకు పంటకు నిప్పటించిన సంఘటన అదివారం రాత్రి పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన రైతు ఈడ్గీ బాల్‌రాజ్ తనకున్న 7.15 ఎకరాల పంట పోలంలో చెరుకు పంటను లక్షల రుపాయలు ఖర్చు పెట్టి సాగు చేశాడు. పంట కోతకు వచ్చింది. నాలుగు రోజుల్లో పంటను కోత చేయాలని చెరుకు ఫ్యాక్టరీ యజమానులతో మాట్లాడారు. చెరుకు ఫ్యాక్టరీ యజమానులు సరే అన్నారు.అదివారం రాత్రి సుమారు 8గంటల ప్రాతంలో గుర్తు



తెలియని వ్యక్తులు కోతకు వచ్చిన చెరుకు పంటకు నిప్పటించారు. ఈ విషయం తెలసిన వెంటనే రైతు బాల్‌రాజ్‌తో పాటు కుటుంబ సభ్యులు, రైతులు, గ్రామస్థులు అక్కటికి వెల్లి నిప్పు ఆపటానికి సకల ప్రయత్నాలు చేశారు. బోరు బావుల నుండి నీరు తెచ్చి పంటను రక్షించాలని

మిగతా 3లో

## వినతులను సత్వరమే పరిష్కరించాలి



- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 19) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబందిత శాఖ జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రంలో ఆయన ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. జిల్లాలోని

మిగతా 3లో



### పార్టీ మారిన ఎమ్మెల్యేల నుంచి ఎన్ని కోట్ల ముడుపులు

## తీసుకున్నారో క్లారిటీ ఇవ్వండి

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరిన మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్
- తన కుటుంబ సభ్యుల కోసమే వికారాబాద్ మున్సిపల్ చైర్మెన్ రిజర్వేషన్‌ను ఎస్సీ(మహిళ)గా చేయించారు
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఆరోపణలు చేసిన ఆనంద్

3 లో

## పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత

- జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా
- జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా హెల్త్ చెక్అప్ శిబిరం ప్రారంభించిన జిల్లా ఎస్పీ



3 లో

## రూ.40 కోట్ల నిధులతో

# మేడ్చల్‌లో అభివృద్ధి సంబరం

- అలియాబాద్, మూడు చింతలపల్లిలో రూ.30 కోట్ల పనులు
- ఎల్లంపేటలో రూ.9.43 కోట్లు
- మూడు చింతలపల్లి, మేడ్చల్‌లో నూతన తహసీల్దార్
- జాయింట్ సబ్ రిజిస్ట్రార్ భవనాల ప్రారంభం
- 18,506 మంది మహిళలకు చీరలు
- రూ.2.33 కోట్ల వడ్డీలేని రుణాలు
- సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

9 లో



# జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం..- కార్యకర్తలే బీజేపీకి బలం

### బడంగ్‌పేట్‌లో అందెల శ్రీరాములు దిశానిర్దేశం



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 19): మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లో బడంగ్‌పేట్, నాదర్గుల్, బాలాపూర్ డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు హాజరై నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు పార్టీని పటిష్టం చేయడమే ప్రాధాన్యంగా పెట్టుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, బీజేపీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేరవేయాలని తెలిపారు. గత పాలకుల వైఫల్యాలను వాస్తవాలతో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. సమన్వయంతో పనిచేస్తేనే విజయం సాధ్యమని, వ్యక్తిగత భేదాలను పక్కనబెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్న శ్రీరాములు, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీకి బలంగా నిలవాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు, కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లి బీజేపీని మరింత బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించాలనే సంకల్పంతో సమావేశం ఉత్సాహంగా సాగింది.

## లాల్ పహాడ్ లోని ఇండియా ఏటీఎంను పగులగొట్టిన దొంగలు




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:19): మండల పరిధిలోని లాల్ పహాడ్ చౌరస్తా వద్ద ఉన్న ఏ టీ ఎం ను సోమవారం నాడు ఉదయం 3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఏ టీ ఎం ను పగుల గొట్టి నా దొంగలు పరారి అయినట్టు సంతోష్ కుమార్ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సంబంధిత ఏ టీ ఎం. మెంటేనెన్స్ సూపర్వైజర్ గా పనిచేస్తున్న సంతోష్ కుమార్ ఈ రోజు 12 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిరియదు చేసిన ట్టు ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఎస్ ఐ విజయ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 13 న ఏ టీ ఎం లో సూపర్ వైజర్ గా పనిచేస్తున్న సంతోష్ కుమార్ పిర్యాదు లో పేర్కొన్నాడు అని ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఈ ఉదయం అందజ 3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఏ టీ ఎం ను పగుల గొట్టి నట్టు, ఏ టీ ఎం లో డబ్బులు ఏమి పోలేదని ఆయన పిర్యాదు లో పేర్కొన్నాడు అని ఎస్ ఐ విజయ్ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

## పల్లెబాటను విజయవంతం చేయాలి

**-మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) ః వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలంటూ డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన, నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీంభరత్ ఆధ్వర్యంలో నేటి నుంచి ఫిబ్రవరి 1వరకు పల్లెబాట కార్యక్రమం చేపట్టారని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ఉపాధిహామీ పథకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చేవెళ్ల మండలంలోని ఆలూర్‌లో ప్రారంభించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఉపాధిహామీ పథకం చట్టాన్ని పునరుద్దరించాలని ఆలూర్ గ్రామం నుంచి డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి పల్లెబాట పట్టారని తెలిపారు. ఈకార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ బొంతు రాంమోహన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీంభరత్ హాజరవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కోమటి కుంటకు ఊపిరి మొదలైన శుభ్రత పనులు

### కాంగ్రెస్ నేతల చొరవతో స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 19):అల్మాస్ గూడ గ్రామ పరిధి 57వ డివిజన్‌లోని కోమటి కుంట చెరువు చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి, పనికిరాని చెత్త చెదారం పేరుకుపోవడంతో పరిసర ప్రాంతాలు కంపుమయంగా మారిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితితో చెరువు పక్కనే ఉన్న కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రజలతో కలిసి కోమటి కుంట చుట్టూ పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించారు. చెరువు దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని భావించిన కాంగ్రెస్ నాయకులు ఈ అంశాన్ని జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, సోమవారం జేసీబీ యంత్రాన్ని పంపించి శుభ్రత పనులను ప్రారంభించారు. ముఖ్యంగా అల్మాస్ గూడ నుంచి రాజీవ్ గృహకల్ప, విశాఖ నగర్ మీదుగా గుఱ్ఱంగూడకు వెళ్లే మెయిన్ రోడ్ పక్కన చెరువు చుట్టూ పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, చెత్త తొలగింపు పనులకు తొలి ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డితో పాటు మల్గారి శ్రీధర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, షైన్ వర్గీస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. నవారు మల్లా రెడ్డి మాట్లాడుతూ.. కోమటి కుంటను పూర్తిగా శుభ్రం చేసి పునరుజ్జీవింపజేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. చెరువు శుభ్రత పనులు కొనసాగితే పరిసర కాలనీలకు శాశ్వత ఉపశమనం లభిస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి పేర్కొన్నారు.

## కళాకారులకు ఐక్యత పౌండేషన్ ఆర్థిక సహాయం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 19) అంతరించిపోతున్న గ్రామీణ కలలను ప్రోత్సహించి కాపాడుకోవాలని ఐక్యత పౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆమనగల్లు మండలంలోని సింగంపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన సీతారాముల కళ్యాణం నాటక ప్రదర్శన విషయాన్ని తెలుసుకున్న ఆయన సోమవారం కళాకారులకు పౌండేషన్ ద్వారా 25 వేల ఆర్థిక సహాయాన్ని పౌండేషన్ సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో భజన బృందం సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు రచ్చశ్రీరాములు, నరసింహ, సత్తయ్య, విష్ణు, స్కైలాబ్, వెంకటయ్య, మల్లయ్య, లక్ష్మయ్య ,జంగయ్య, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మధుబన్ నుండి శ్రీరామ కాలనీకి రోడ్డు వేయించండి

**★ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 19):మధుబన్ కాలనీ నుండి శ్రీరామ కాలనీకి వచ్చే ప్రధాన రహదారిలో నూతన రోడ్డు వేయాలని జల్ పల్లి మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరారు. ఈ మేరకు సోమవారం మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. మధుబన్ నుండి శ్రీరామ కాలనీకి వచ్చే రోడ్డు మార్గం సరైనదిగా లేక ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలుగా ఏర్పడి, కాలనీ నుండి బయటకు వెళ్లాలన్న రావాలన్నా ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. అలాగే రోడ్డును కూడా వెడల్పు చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. 20వేల జనాభా ఉన్న శ్రీరామ కాలనీ ప్రధాన రహదారిలో సరైన రోడ్డు మార్గం లేకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజల సౌకర్యార్థం త్వరలోనే మధుబన్ కాలనీ నుండి శ్రీరామ కాలనీకి నూతన రోడ్డు మార్గం వేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశీగారి యాదగిరి, ప్రేమ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మస్నా రవికుమార్, శ్రీరామ కాలనీ సీనియర్ నాయకులు పసుపుల గోపాల్, అప్పం కృష్ణ, కటకం శ్రీహరి, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు కె శ్రీకాంత్, సంపంగి నరసింహ, నీలి రాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## డి.సీ ఆదేశాలతో అక్రమ గోడ తొలగింపు

**శ్రీ నిలయం టౌన్షిప్ రోడ్ నెం.8శ్రీ సాయి చైతన్య పూరి మధ్య రహదారి పునరుద్ధరణ**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 19): బడంగ్ పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ (డి.సీ) ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి పీ. కిరణ్ కుమార్ సిబ్బందితో కలిసి చర్యలు చేపట్టి, శ్రీ నిలయం టౌన్షిప్ రోడ్ నెంబర్8, శ్రీ సాయి చైతన్య పూరి కాలనీ మధ్యలో అక్రమంగా నిర్మించిన గోడను కూలగొట్టారు. ప్రజా రహదారిని అడ్డగించిన ఈ గోడ కారణంగా వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించారు. టౌన్ ప్లానింగ్ విభాగం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగినట్లు నిర్ధారించడంతో డి.సీ ఆదేశాల మేరకు తొలగింపు చర్యలు చేపట్టారు. అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది గోడను పూర్తిగా కూలగొట్టడంతో రహదారి మళ్లీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి పీ. కిరణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే అక్రమ నిర్మాణాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. పట్టణ ప్రణాళిక నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాలనీల్లో ఎవరైనా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.

అక్రమ గోడ తొలగింపుతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, కాలనీవాసులకు ఉపశమనం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా రహదారుల పరిరక్షణకు అధికారుల చర్యలు ఆదర్శంగా నిలిచాయని పలువురు తెలిపారు.



## వినతులను సత్వరమే పరిష్కరించాలి



మొదటిపేజీ తరువాయి...

వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 33 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలపై అధికారులతో సమీక్షించారు. వేడుకల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ సూపరిండెంట్లు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో జిల్లా నీరు, పారిశుధ్యం-7వ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడి శ్రీలత, డీఆర్వో సంగీత తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి



**చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) :** సీఎం రేవంత్‌రెడ్డి రైతుల పక్షాపాతి అని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్, మొయినాబాద్ మండలాలకు చెందిన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై పరికరాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమన్నారు. రైతును రాజుగా చూడాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయమన్నారు. చేవెళ్ల డివిజన్‌లో మొదటి విడత కింద 68మందిని ఎంపిక చేసి రూ.69లక్షల79వేలతో పరికరాలు అందించామన్నారు. అవసరమున్న ప్రతి రైతుకు పరికరాలు అందిస్తామని చెప్పారు. క్లస్టర్ పరిధిలో రైతులను ఎంపిక చేసే బాధ్యత ఏఈవోలు తీసుకోవాలని సూచించారు. రైతులను వ్యవసాయ ఎగ్జిబిషన్లకు తీసుకెళ్లి పనిముట్లపై అవగాహన కల్పించాలన్నారు. అవసరం ఉన్న రైతులకు టమాటా బాక్స్‌లు అందజేయాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకుని సాగులో దిగుబడులు సాదించాలన్నారు. అనంతరం రైతులకు ప్రొసిడింగ్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పొల్యూష్యన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మేన్ మధుసూదన్‌రెడ్డి, ఏడీఏ టెక్నికల్ పద్మజ, ఏడీ సురేష్‌బాబు, తహసీల్దార్ కృష్ణయ్య, ఏవో శంకర్‌లాల్, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మేన్, వైస్‌చైర్మేన్ గడ్డమీది పెంటయ్య, బ్యాగరి రాములు, చేవెళ్ల, ముడిమ్యాల సోసైటీ చైర్మేన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, సోసైటి మాజీ డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచులు రమేష్‌గౌడ్, జహంగీర్, సీనియర్ నాయకులు కాసుల రాముగౌడ్, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, డైరెక్టర్లు జనార్దన్, హనిఫ్, నాయకులు మాణిక్యం,కుమార్ తదితరులు ఉన్నారు.

# గోపాల్‌పూర్‌లో నాలుగు ఎకరాల చెరుకు పంటకు నిప్పు

మొదటిపేజీ తరువాయి...

నానా ప్రయత్నాలు చేశారు. చివరకు సుమారు నాలుగు ఎకరాల చెరుకు పంట పూర్తిగ అగ్నికి దగ్ధం అయింది. సుమారు ఆరు లారీల చెరుకు పంట పూర్తిగ కాలిపోయిందని రైతు వాపోయాడు . దీంతో సుమారు రూ. 2లక్షల వరకు నష్టం జరిగిందని రైతు బాల్‌రాజ్ తెలియచేశాడు.కనీసం మూడు రోజులల్లో పంట కోత చేసేదని, కురిసిన భారీ వర్షాలకు ఈ ఏడాది దిగుబడి కూడ తగ్గిందని, కనీసం పంటకు పెట్టిన అప్పులు ఏలా తీర్చాలని రైతు వాపోతున్నాడు. పంట కోతలు కోసి విక్రయాలు చేస్తే కనీసం పెట్టిన పెట్టుబడులు తీరుతాయని రైతు ఎంతో ఆశ పడ్డాడు. చివరకు నిరాషనే మిగిలిందని రైతు అంటున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు బాల్‌రాజ్ కోరుతున్నాడు. కనీసం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం అందుబాటుల్లో ఉంటే కాస్త పంట దక్కేదని రైతు ఆవేధన వ్యక్తం చేస్తున్నాడు.పదేళ్ల నుండి మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రంను ఏర్పాటు చేయాలని పాలకులకు, అధికారులకు విన్న వించిన ఫలితం లేదని పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి, బండమీదిపల్లి, పెద్దేముల్, సిద్దన్నమడుగుతండా,జైరాంతండా, ఓంలానాయక్‌తండా, అడ్కిచెర్ల., బుద్దారం, తింసాన్‌పల్లి, ఇందూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. ప్రతి ఏటా గుర్తు తెలియని వ్యక్తులు,విద్యుత్ షాట్ సర్క్యుట్‌తో చేతికి వచ్చిన చెరుకు, కంది పంటలు కాలిపోతున్నాయి. ఈ విషయాన్ని



విద్యుత్ అధికారులకు పంట పోలాల్లో విద్యుత్ వైర్లు బాగుచేయాలని పదే పదే కోరిన లాభం లేదు. పంటలు కాలి పోయిన సమయంలో పాలకులు, ఉన్నతాధికారులు సరే తప్ప ఎక్కడ న్యాయం జరుగడలేదు.దీంతో ప్రతి ఏటా రైతులు లక్షల్లో నష్టపోతున్నారు.ప్రభుత్వం వెంటనే స్పదించి మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రంను ఏర్పాటు చేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 19):** పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత అని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా అన్నారు.జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు జిల్లా పోలీస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డ్స్ అధికారుల మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన మెగా ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు , జిల్లా ఏఆర్ విభాగం మరియు హోం గార్డులకు మరియు వారి కుటుంబ సభ్యులకు భారీ స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. విధి నిర్వహణలో నిరంతరం మానసిక, శారీరక ఒత్తిడికి గురయ్యే పోలీసుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వారిలో ధైర్యాన్ని, దృఢత్వాన్ని నింపడమే ఈ మెగా శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.శిబిరంలో భాగంగా నిపుణులైన వైద్య బృందం సిబ్బందికి ఈసి?జి, రక్తపోటు (బీపీ), షుగర్ లెవల్స్, బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ) మరియు హృదయ స్పందన రేటు వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు.. జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ ( రోగ నిపుణులు), ఆర్థోపెడిక్ (కీళ్ల వ్యాధి నిపుణులు), కార్డియాలజిస్ట్ (గుండె సంబంధిత నిపుణులు),



డెంటల్ మరియు కంటి పరీక్షలను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించారు. కేవలం సిబ్బందికే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు కూడా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడమే కాక, తదుపరి చికిత్స కోసం తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...., ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తి పోలీస్ వృత్తిలో ఉన్నవారికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజ రక్షణలో అహర్నిశలు శ్రమించే పోలీసులు తమ ఆరోగ్యం పట్ల ఏమాత్రం అశ్రద్ధ వహించకూడదని, పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగ దృఢంగా ఉన్నప్పుడే ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించడం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న పని ఒత్తిడి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం మరియు తగినంత విశ్రాంతికి సమయం కేటాయించాలని తెలిపారు. కేవలం జబ్బు పడినప్పుడు మాత్రమే కాకుండా, ఇలాంటి ముందస్తు వైద్య పరీక్షల ద్వారా భవిష్యత్తులో రాబోయే తీవ్ర అనారోగ్య సమస్యలను ఆదిలోనే అరికట్టవచ్చని ఆమె సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్వర్ణ కుమారి, డిఆర్‌సిబి డీఎస్పీ జానయ్య, డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్‌పి వీరేష్, ఏఓ ఖజామోహినోద్దీన్ పాల్గొన్నారు. అలాగే ప్రముఖ వైద్యులు సత్యనారాయణ, రాజశేఖర్ రెడ్డి, జగదీష్, చంద్రకాంత్, చిరంజీవి తమ వైద్య సేవలను అందించారు. ఇట్టి కార్యక్రమం లో ప్రభుత్వ హాస్పిటల్,కంటినెంటల్, డా. ఐ అగరర్వాల్, మాక్స్ విషన్, శ్రీ సాయి డెంటల్ ల డాక్టర్ లు, సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ గారు, పలువురు సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. తమ సంక్షేమం కోసం ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రేషన్ డీలర్‌పై విచారణ

అర్ఐ శివ చరణ్



**యాలాల, మేజర్ న్యూస్(జనవరి 19):** మండలం పరిధిలోని నాగసముందర్ గ్రామంలో రేషన్ సరుకుల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత రేషన్ డీలర్‌పై సోమవారం ఆర్ఐ శివచరణ్ విచారణ చేపట్టారు.స్టాక్ రిజిస్టర్,పంపిణీ రికార్డులు,ఈ-పాస్ వివరాలను పరిశీలించి లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. సరుకులు తక్కువగా ఇవ్వడం, ఆలస్యం వంటి అంశాలపై విచారణ కొనసాగుతోందని తెలిపారు.తప్పిదాలు చేసినట్లు తేలితే రేషన్ డీలర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ శివచరన్ స్పష్టం చేశారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేల నుంచి ఎన్ని కోట్ల ముడుపులు

## తీసుకున్నారో క్లారిటీ ఇవ్వండి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(జనవరి 19):** బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కోట్ల రూపాయలు ముడుపులు తీసుకున్నట్లు బయట ప్రచారం జరుగుతుందని దీనిపై స్పీకర్ ప్రసాద్ కుమార్ క్లారిటీ ఇవ్వాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డా.మెతుకు ఆనంద్ కోరారు.సోమవారం ఆయన వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై చేసిన వాఖ్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ సీఐ కి ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన ఎస్పీ కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడారు.ఈ సందర్బంగా ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలనమైన ఆరోపణలు చేశారు.స్పీకర్ ప్రసాద్ కుమార్ తన కుటుంబ సభ్యుల కోసమే గతంలో వికారాబాద్ జడ్పీటీసీ స్థానాన్ని,ప్రస్తుతం వికారాబాద్ మున్సిపల్ చైర్మేన్ రిజర్వేషన్‌ను ఎస్సీ(మహిళ)గా రిజర్వు చేయించారని ప్రచారం జరుగుతుందని ఆరోపించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

## –బీజేపీ వీడి బీఆర్ఎస్‌లో చేరిన మిట్ట రంగారెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) : మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరిగిద్ద వార్డుకు చెందిన బీజేపీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మిట్ట రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆయన అనుచరులు, కుటుంబ సభ్యులు బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు మాజీ మంత్రి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, రెండేళ్ల పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస పార్టీపై ప్రజల్లో ఎంతో నమ్మకముందని, పార్టీ గుర్తులపై జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందన్నారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చైర్మెన్ పీఠాన్ని దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మిట్ట రంగారెడ్డి మాట్లాడుతూ....స్వంత గూటికి రావడం చాలా సంతోషంగా ఉందని, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నానని, చేవెళ్ల చైర్మెన్ పదవిని బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచ్ ఎన్ను జంగారెడ్డి, నాయకులు మాణిక్యరెడ్డి, చాకలి కృష్ణ, నరేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, దండు సత్తి, బ్యాగరి నర్సింలు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# సత్తిరెడ్డిని పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 19):అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జల్ పల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్ రెడ్డి సత్తిరెడ్డిని పరామర్శించిన మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. అనారోగ్య కారణాలవల్ల అకస్మాత్తుగా గచ్చిబౌలిలోని ఓమేధా ఆస్పత్రిలో చేరడంతో వారి కుటుంబ సభ్యులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి, సూర్ రెడ్డి జంగారెడ్డి, సూర్ రెడ్డి గోపాల్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గచ్చిబౌలిలోని హాస్పిటల్ కు వెళ్లి సత్తిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లను మెరుగైన చికిత్స అందించాలని కోరారు. సూర్ రెడ్డి సత్తిరెడ్డి ఆరోగ్యం పట్ల ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేస్తూ త్వరగా కోలుకొని, ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికలవేళ మండల్లో మారుతున్న రాజకీయ సమీకరణలు

- మొయినాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్కు ఎదురుదెబ్బ
- మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బిఆర్ఎస్‌లో చేరిక
- కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాల పోరు భరించలేక విగ్నేశ్వర్ రెడ్డి
- సురంగల్ 14వ వార్డుకు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా కర్రోల శ్రీధర్



మొయినాబాద్ మేజర్ న్యూస్( జనవరి 19) కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విధులు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేసిన నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయి ఎమ్మెల్యే కాలే యాదయ్య ఒక వర్గం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ భీమ్ భరత్ మర వర్గం ఈ రెండు వర్గాల పోరు తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని విడుదల విఘ్నేశ్వర్ రెడ్డి అన్నారు సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామంలో మాజీ సర్పంచ్ గడ్డ మంచిరెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వందల మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విడుదల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీలో వర్గాల పోరు ఒత్తిడికి తట్టుకోలేకే బిఆర్ఎస్ లో కాంగ్రెస్ నాయకులు, మొయినాబాద్ మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ విగ్నేశ్వర్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులను బిఆర్ఎస్ లో చేరుతున్నామన్నారు. విగ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...చేవెళ్ల నియోజకవర్గం లో బి ఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి అసలైన కాంగ్రెస్ వాదులకు చుక్కలు చూపిస్తున్న కాలే యాదయ్య పోరు తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వ్యక్తుల కాకుండా వలస వచ్చిన వారికి టికెట్లు ఇస్తానని ఎమ్మెల్యే హామీలతో ఎమ్మెల్యే చేష్టలతో పార్టీ కోసం ఏళ్ల తరబడి కృషి చేసిన వారు పార్టీ కోసం ఏళ్ల తరబడి శ్రమించిన మాకు అన్యాయం జరుగుతుందన్నారు అందుకే మా గ్రామంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి క్యూ కడుతున్నామన్నారు. కర్రోల శ్రీధర్ టిఆర్ఎస్ నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి పార్టీ కండువను కప్పి సురంగల్ లోని 14వ వార్డుకు బి ఆర్ఎస్ అభ్యర్థిగా బలపరిచారు అతనితో పాటు గ్రామంలోని యువకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలోమొయినాబాద్ మాజీ సర్పంచ్ ఎండి రాహూఫ్, సీనియర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పశువులకు చికిత్సలు చేయించుకోవాలి

## – పర్వతాపూర్ సర్పంచ్ అశోక్



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 19): రైతులు తమ పశువులకు అవసరమైన చికిత్సలు చేయించుకోవాలని పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్ కోరారు. సోమవారం మండల పరిధిలోని పర్వతాపూర్‌లో ఉచిత పశు గర్భకోశవ్యాధి చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత పశువైద్య శిబిరాలతో పశువైద్య సిబ్బంది రైతుల వద్దకే వస్తున్నారని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని తమ పశువులకు చికిత్సలను ఉచితంగా చేయించుకోవాలని సర్పంచ్ అశోక్ అన్నారు. శిబిరంలో పశువులకు ఉచితంగా గర్భకోశవ్యాధి చికిత్సలు చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేష్, గ్రామస్థులు మరాఠీ సిద్ధు, శ్రీనివాస్ రెడ్డి, ఈసరి మల్లేష్, కావలి శ్రీను, పత్తి రాములు, నర్సింహ్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చాకలి ఈశ్వరయ్య, కర్రోళ్ల వెంకటయ్య, కాశ అంజనేయులు, డబ్బు అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కర్షక కార్మికుల పొట్టకొట్టేందుకు కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక చట్టం

## ★సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి జి.కవిత



కందుకూరు,మేజర్‌న్యూస్(జనవరి 19):దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కర్షక,కార్మికుల పొట్టకొట్టేందుకు రైతు కార్మిక చట్టాలు తీసుకువస్తుందని సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి జి.కవిత, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగళ్ళ కుమార్‌లు ఆరోపించారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో సీఐటీయు మండల నాయకులు రాయికంటి శేఖర్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల,రైతుల, వ్యవసాయ కూలీల పొట్టకొట్టే విధానాలను తీసుకరావడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.కార్పోరేటర్లకు తొత్తులుగా తీసువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్, గ్రామ పరిశ్రమలలో పని చేసే కార్మికులకు 26 వేల వేతనం చెల్లించాలని ,12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలన్నారు.వీజీ జిరామ్‌జీ2025/197 చట్టాన్ని విరమించుకోవాలని,దీనితో ఉపాధి హామీ కూలీల పొట్టకొట్టే విధంగా ఉందన్నారు. 2005 సంవత్సరంలో మహాత్మగాంధీ ఉపాధిహామీ పథకం ఎర్ర జెండా పోరాటం వల్ల వచ్చిందని గుర్తు చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి పనిని నిర్వీర్యం చేయాలని కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. ఉపాధి కూలీలకు 200 వందల నుండి 6 వందలకు పెంచాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వ కార్పోరేటర్లకు తొత్తుగా వ్యవహరిస్తే దేశంలో ఉన్న అన్ని కార్మిక చట్టాలు ఏకం చేస్తామని హెచ్చరించారు. ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు,కర్షకులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్,అంజయ్య,బండి సత్తయ్య, వెంకటయ్య,భిక్షపతి,రాజు,శ్రీధర్, చెన్నయ్య,శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాటలతో కాదు ప్రభుత్వం చేసిన పనులతో పాలనను ప్రజలు కొలుస్తారు

## ★మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 19): హడాహుడి మాటలతో కాదు ప్రభుత్వం చేసిన పనులతో ప్రజలు పాలనను కొలుస్తారని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. కేసీఆర్ పదేళ్ల పాలనల రైతు బంధు,మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆరోగ్య శ్రీ,గురుకులాలు వంటి ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రచారం కోసం కాదు,ప్రజలు అనుభవించిన తీరు స్పష్టంగా కనబడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రకటనలు ఎక్కువ,ఫలితాలు తక్కువని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు పదేళ్ల సుస్థిరమైన పాలన, రెండేళ్ళ గందరగోళ పాలనను పోల్చి చూస్తున్నారని మహేందర్‌రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలి
- కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి



**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 19):** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం కొడంగల్ మున్సిపాలిటీ ఆవరణలో 2023-2024, 2024-2025 సంవత్సరం బ్యాంకు లింకేజీ ద్వారా 119 స్వయం సహాయక సంఘాలకు రూ.5061136 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే తోడ్పాటును సద్వినియోగం చేసుకొని వారి జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలన్నారు. ప్రతీ మహిళ లక్షాధికారి కావాలని ఆకాంక్షించారు. అదే విధంగా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, మాజీ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, మాజీ కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్, రమేశ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి యం.కృష్ణంరాజు, టీపీసీసీ సభ్యుడు ఎండీ.యూసుఫ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, ప్రజాప్రతినిధులు, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రేపటి నుండి అన్నోజిగూడలో శ్రీ గాయత్రీ దేవి వార్షికోత్సవాలు

- మూడు రోజుల పాటు అభిషేకం, హవనాలు, సామూహిక కుంకుమార్చనలు- భక్తుల ఉత్సాహం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 19) :** ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడలోని శ్రీ గాయత్రీ దేవి ఆలయంలో వార్షికోత్సవ ఉత్సవాలు జనవరి 21 నుంచి 23 వరకు ఘనంగా జరగనున్నాయి. శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి దివ్య ఆశీస్సులతో, శ్రీ మాతా సేవాశ్రమం ఆధ్వర్యంలో మూడు రోజుల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడతాయి. మూడు రోజులపాటు భక్తులు శ్రీ గాయత్రీ దేవి అభిషేకం, నిత్యపూజలు, గాయత్రీ, చండీ, రుద్ర హవనాలు, సామూహిక కుంకుమార్చనలు, లక్ష ఆర్చనలు, పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొని ఆధ్యాత్మిక అనుభూతిని పొందవచ్చు. చివరి రోజు సాయంత్రం నిర్వహించబడే సహస్ర దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అలాగే భక్తులు కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, శ్రీ గాయత్రీ దేవి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# తాండూరు పట్టణ అభివృద్ధి కోసం అధిక నిధులు తెస్తా, అభివృద్ధిని సాధిస్తా

- తాండూరు ప్రాంతం అభివృద్దే తన లక్ష్యం
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

**తాండూరు, మేజర్ న్యూస్ (జనవరి 19):** తాండూరు పట్టణ అభివృద్ధి కోసం అధిక నిధులు తెస్తా, అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తా అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణానికి మంజూరైనా 18కోట్ల 70లక్షల రూపాయల నిధులతో చేపట్టానున్న వివిధ పనులకు సోమవారం నాడు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. పాత తాండూరులోని అంబేద్కర్ పార్క్ దగ్గర పాత పంపు హౌస్, కొత్త పంపు హౌస్ దగ్గర, గొల్ల చెరువు దగ్గర నీటి కాలుష్యం ను నివారించుటకు సీసీ డ్రెన్ తదితర పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ....పట్టణ అభివృద్ధి కోసం నిధుల కొరత లేదు అని, ఎన్ని నిధులైన తెస్తా అని పేర్కొన్నారు. ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయిన వివిధ పార్టీల నేతలు తమ ఉనికి కోసం ఏదేదో మాట్లాడుతున్నారు అని ఎమ్మెల్యే బుయ్యని మండిపడ్డారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దారా సింగ్, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, నేతలు రవి గౌడ్.,మల్లేశం, అబ్దుల్ రాహుఫ్, అబ్దుల్ లాల,అప్పు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

# ఎమ్మెల్యే, అధిష్టానం ఆదేశిస్తే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నిలబడడానికి సిద్ధం

- తెలంగాణ ఉద్యమకారుడు, న్యాయవాది జిలాని

**యాలాల, మేజర్ న్యూస్(జనవరి 19):** 8వార్డ్ రాజీవ్ ఇందిరమ్మ కాలనీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు, న్యాయవాది జిలాని తెలిపారు. 8వార్డులో స్థానికంగా నేను వార్డులో నెలకొన్న ప్రతి సమస్య పైన నాకు స్పష్టమైన అవగాహన



ఉందన్నారు. ఒక చదువుకున్న విద్యావంతునిగా సుదీర్ఘంగా 20 సంవత్సరాల రాజకీయ అనుభవం గల వ్యక్తిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని విద్యార్థులను యువకులను ఏకం చేసి తెలంగాణ రావడంలో నా వంతు పోరాటం చేయడం జరిగిందని తెలిపారు. వాళ్లకు నాయకత్వం వహించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే తనకు పోటీ చేసేందుకు టికెట్ ఇస్తే గెలిసి చూపిస్తానని అన్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్‌లో 8 బిజి వార్డు లో 450 మెజార్టీ తీసుకొని రావడం జరిగిందని అప్పుడు ఈ వార్డులో అందరూ కూడా ముఖ్య నాయకులు టిఆర్ఎస్ లోనే ఉన్న కష్టపడి మేము కొద్ది మంది అయినా ధైర్యంగా ఆ విజయాన్ని సాధించామన్నారు. వార్డులో సర్వే నిర్వహించి పార్టీ కోసం పనిచేసే నాయకుడికి టికెట్ ఇవ్వాలని జిలాని కోరారు.

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా 'సీఎం రిలీఫ్ ఫండ్'

- డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 19):** నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని హన్మనాయక్ తండాకు చెందిన కమ్లిబాయ్‌కి రూ.16వేలు, కుల్కచర్లకు చెందిన అక్బర్ కు రూ.20వేలు కనకం మొగులయ్య



తిరుమలాపూర్ రూ.18వేలు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మండల నాయకులు లాలు, నర్సింలు తదితరులు ఉన్నారు.

# రోహింగ్యాలపై సమిష్టి చర్చకు పిలుపు..

**-24న ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలి -బాలాపూర్‌లో గణేష్ సేన 'ధర్మ రక్షణ సభ'కు అఖిలపక్ష మద్దతు**

**-పార్టీ భేదాలు పక్కన పెట్టి బాలాపూర్‌కు మేలు చేసే నిర్ణయాలు**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 19):రంగారెడ్డి జిల్లా బాలాపూర్ గ్రామంలోని గణేష్ చౌక్ వద్ద ఈ నెల 24వ తేదీన గణేష్ సేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభ'కు సంబంధించిన ఏర్పాట్లపై అఖిలపక్ష సమావేశంలో విస్తృతంగా చర్చించారు. బడంగ్ పేట్ సర్కిల్ బాలాపూర్ డివిజన్లో అక్రమ చోరీబాట్ల రోహింగ్యాలపై గ్రామ భద్రత, సామాజిక శాంతి, చట్టబద్ధత అంశాలే కేంద్రంగా వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం విలేకరుల సమావేశం సాగింది.
ఈ సందర్భంగా వచ్చిన అతిథులులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి మాట్లాడుతూ..స్థానికంగా నివసిస్తున్న రోహింగ్యాల అంశంపై భావోద్వేగాలకు అతీతంగా, వాస్తవాల ఆధారంగా చర్చ అవసరమన్నారు. అక్రమ కార్య కలాపాలపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని, పార్టీ భేదాలు పక్కనబెట్టి బాలాపూర్‌కు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.
గ్రామస్తులు నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న భద్రతా ఆందోళనలను సమిష్టిగా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం బాలాపూర్ గ్రామ పెద్దలందరికీ ఉందని తెలిపారు. ఈ అంశాన్ని పార్లమెంటు వరకు తీసుకెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పష్టమైన చర్యలు కోరాలని అఖిలపక్ష నాయకులను కోరారు. అక్రమ చొరబాట్ల ప్రభావం అన్ని వర్గాలపై ఉందని, హిందువులతో పాటు ముస్లిం సోదరులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. శాంతి భద్రతలు కాపాడేలా, చట్ట పరిధిలోనే పరిష్కారాలు రావాలని సూచించారు. ఈ సమావేశంలో కోలన్ శంకర్‌రెడ్డి, సింగిరెడ్డి పెంటారెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, గుండుజి రఘునందన్ చారి, వంగేటి లక్ష్మారెడ్డి, పోరేటి శ్రీనివాస్‌రెడ్డి, బాలింగని జంగయ్య, బోర్ర రవి, మేకల సంజీవ, గిరికటి కృష్ణంరాజు గౌడ్, కొంతం ప్రకాశ్‌రెడ్డి, టేకుల శశిధర్‌రెడ్డి, కోటగిరి మురళి, కళ్లెం లక్ష్మారెడ్డి, ఇక్కే శ్రీను, దొడ్డి శ్రీశైలం, మహిపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితర అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్, వందేమాతరం నినాదాలతో గతంలో జరిగిన అంశాలను వివరిస్తూ, పార్టీలకతీతంగా బాలపూర్ నుండి ఆరంభానికి పునాది వెయ్యాలన్నారు. యువతను డ్రగ్స్ బారిన పడేసి హిందూ సమాజాన్ని శారీరకంగా, మానసికంగా బలహీనపరిచే భారీ కుట్ర జరుగుతుందన్నారు. రోహింగ్యాల నుంచి లవ్ జీహాద్, ఫుడ్ జిహాద్, ఆర్థిక జిహాద్, ల్యాండ్ జిహాద్ చేస్తున్నారనీ తెలిపారు. శాంతిభద్రతచట్టబద్ధతే లక్ష్యం అన్న నినాదంతో, ప్రజల ఆందోళనలకు పరిష్కారం చూపే దిశగా 'ధర్మ రక్షణ సభ' నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య, డీసీపీ యోగేష్ గౌతమ్






చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) ః వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య, డీసీపీ చేవెళ్ల యోగేష్ గౌతమ్ సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ఎమ్మెల్యే, డీసీపీ బైక్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రోడ్డు భద్రత నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ద్విచక్రవాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు సెల్‌ఫోన్, సీట్ బెల్ట్ ధరించాలని, మధ్యం సేవించి వాహనలు నడపవద్దని తెలిపారు. తెంగాణ పంచాయతీ ఛాంబర్ గౌరవ అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా 50మందికి స్వంత డబ్బులతో హెల్మెట్‌లను కొనుగోలు చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఏసీపీ కిషన్, రాష్ట్ర పొలూష్యన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్‌చైర్మెన్ గడ్డమీది పెంటయ్య, బ్యాగరి రాములు, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, సొసైటి మాజీ డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచులు రమేష్‌గౌడ్, జహంగీర్, సీనియర్ నాయకులు కాసుల రాముగౌడ్, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, డైరెక్టర్లు జనార్ధన్, హనిఫ్, నాయకులు మాణిక్యం,కుమార్ ఉన్నారు.

# ముగిసిన దెబ్బడగూడ క్రికెట్ ప్రీమియర్ లీగ్



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 19): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ క్రీడలు విజయవంతంగా ముగిసాయి. సోమవారం గెలుపొందిన క్రీడాకారులకు స్పాన్సర్లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సహకరించిన పెద్దలు నాయకులు గ్రౌండ్ స్పాన్సర్ ఎల్మటి లక్ష్మీ దేవేందర్ రెడ్డి,మొదటి బహుమతి ఏనుగు జంగారెడ్డి, 50,000, రెండవ బహుమతి డేరంగుల చైతన్య కుమార్, వినోద్ కుమార్ బ్రదర్స్ 30,000, మూడో బహుమతి బండ నరసింహ 20,000 లు అందించారు క్రీడలలో భాగంగా అన్న వితరణ గ్రామ ఉపసర్పంచ్ చెంచు అంజమ్మ, నరసింహ, విజయ రామ కృష్ణ, ట్రోఫీల స్పాన్సర్ బండ పరమేష్, టోర్నమెంట్ స్పాన్సర్ జిట్ట రాజేందర్ రెడ్డి 10,000, గ్రామ సర్పంచ్ మల్లేపల్లి బాల్రాజ్ 10,000 డేరంగుల ఆంజనేయులు 10,000 మాన్ అఫ్ ది సిరీస్ శ్యామల దయాకర్ రెడ్డి, టోర్నమెంట్ స్పాన్సర్ పెరుమళ్ళ శేఖర్ 5000, కందడి నరేష్ 5000, బ్యాట్ల స్పాన్సర్ మోటి జంగయ్య, టోర్నమెంట్ స్పాన్సర్ శ్వేతా విక్రం రెడ్డి 5000,, బ్యాట్స్ స్పాన్సర్ డేరంగుల మమతా భాస్కర్, బాల్స్ స్పాన్సర్ డేరంగుల రమేష్ క్రాకర్స్ స్పాన్సర్ వేణుగోపాల్ లు సహకార అందించి క్రీడలను విజయవంతంగా ముగించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ మోటే జంగయ్య, నీలం వెంకటేష్, ధ్యారంగుల దుర్గ ప్రసాద్, కర్రె అరవింద్, అక్కెనపల్లి సునీల్, యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ ఆఫీసర్‌కి వినతి పత్రం



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 19)ః భారత రాజ్యాంగలోని ఆర్టికల్ 326 ప్రకారం ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు, అందుకు ఓటర్ల జాబిత తయారీ, ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా, విశ్వసనీయతతో, జవాబుదారీగా, చట్టబద్ధంగా జరగాలని ప్రజాస్వామ్య వ్యవస్థ అపహ స్యం చేసే దిశగా దిగజారిపోయిందని బిఆర్ఎస్ నాయకులు సోమవారం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎమ్‌సి పరిధిలోని ఓల్డ్ మనికొండ మున్సిపల్ ప్రస్తుత వార్డు 127 మణికొండ మరియు వార్డు 128 నెక్నాంపూర్‌లలో ఓటర్ల జాబితా తయారీలో తగిన ప్రక్రీయ పాటించడబడడం లేదని రిమోట్ కంట్రోల్ అనధికార ఏజెంట్లు యాక్సెస్ చేసి నిర్వహిస్తున్నారని, అట్టి వ్యవస్థను కూల్చివేయడం రాజ్యాంగ పరంగా తక్షణ అవసరం అని ఇది విఫలమైతే ప్రజాస్వామ్య ప్రక్రియ కూడా రాజీ పడుతుందని పరిహార దిశగా న్యాయ విచారన జరపాలని మరియు వ్యవ స్థను సరిదిద్దాలని ఆఫీసర్‌ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతారాం దూలిపాళ, కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందెలక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, షేక్ ఆరిప్, సుమనళిని, జైరామ్, బొడ్డు శ్రీధర్, నూకల బిందు, దేవి ప్రియ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను అధికారులు గుర్తించాలి




మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 19)ః ప్రజా సమస్యలు తెలుసుకొవడానికి బిఆర్ఎస్ నాయకులు చేపట్టిన మీ సమస్య మా భాద్యత, ప్రజలతో ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా నార్సింగ్‌లోని గీతాంజలి వేదిక, స్వస్తిక్‌నగర్ పరిసర ప్రాంతాలలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైయ్యే విద్య, వైద్యం గురించి ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు. ప్రస్తుత ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని గద్దెనెక్కిన ప్రభుత్వం కల్లిబొల్లి మాటలతో సమయం గడుపుతుందని అన్నారు. ఓ వ్యక్తి తాను పంచాయితిగా ఉన్న సమయంలో 225 గజాల పెంకుటిల్లుకు ఇప్పుడు ఆక్యుపెన్సి సర్టిపికేట్ జతపరచలేదని సాకు చెబుతూ జలమండలి అధికారులు నీటి సరఫరాకు మూడు రెట్లు ఫెనాల్టి వసూలు చేస్తున్నారని మోరపెట్టుకున్నారు. ఇలాంటి ఎన్నో ఇబ్బందులు పెడుతున్న అధికారులు ప్రజల సమస్యలను అర్థం చేసుకొవాలని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యాక్రమంలో కుంబగళ్ల ధన్‌రాజ్, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, షేక్‌ఆరిఫ్, సుమనళిని, జైరామ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) ఃతెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేవెళ్ల మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాలె యాదయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు నమసమాజ నిర్మాతలన్ని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంఈవో పురన్‌దాస్, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు పడాల ప్రవీణ్‌కుమార్, నర్సింలు, విజయ్‌కుమార్, మండల బాధ్యులు భరత్, ప్రకాశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు కిరణ్‌మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## కాచవానిసింగారంలో ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

- ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 19) :** మేడ్చల్ జిల్లా పోచారం డివిజన్ కాచవానిసింగారం రెవెన్యూ పరిధిలో అక్రమ కబ్జాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపారు. సర్వే నంబర్ 66లోని 6.12 ఎకరాల ప్రభుత్వభూమిని స్వాధీనం చేసుకుని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అక్రమంగా భూమిని ఆక్రమించి వెంచర్ నిర్మించి ప్లాట్లు విక్రయించినట్లు నల్లా మల్లారెడ్డిపై వచ్చిన ఫిర్యాదులతో అధికారులు రంగంలోకి దిగారు. ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా, రెవెన్యూ, సర్వే అధికారులు పలుమార్లు స్థల పరిశీలన చేసి సర్వే నిర్వహించారు. సోమవారం ఉదయం ప్రత్యేక వాహనాల్లో పోలీసు బందోబస్తుతో అక్కడికి చేరుకున్న అధికారులు మరోసారి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా నల్లా మల్లారెడ్డి అధికారులతో వాగ్వివాదానికి దిగారు. తన పట్టా భూమిలోకి ఎలా వచ్చారని, కోర్టు పరిధిలో ఉన్న భూమిలో నోటీసులు ఇవ్వకుండా ఫెన్సింగ్ ఎలా వేస్తారని ప్రశ్నించారు. అయితే భూస్వామ్య రికార్డులు, సర్వే పత్రాలను పరిశీలించిన అధికారులు భూమి ప్రభుత్వానిదేనని స్పష్టంచేశారు. పోలీసుల భద్రత మధ్య భూమి చుట్టూ గుంతలు తవ్వి ఇనుప రాడ్లు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ పనులు పూర్తి చేశారు. మొత్తం 6.12 ఎకరాల ప్రభుత్వభూమిని కబ్జా నుంచి విడిపించి భద్రపరిచినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. ప్రభుత్వభూముల పరిరక్షణకు ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యువత శ్రేయస్సు కోసం తాత్కాలిక క్రీడ మైదానం ఏర్పాటు

- గ్రామాభివృద్ధే లక్ష్యంగా అన్ని రంగాల్లో సమగ్ర ప్రణాళికతో ముందుకు
- దేవనుర్ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు






**యాలాల, మేజర్ న్యూస్(జనవరి 19):** యువత శ్రేయస్సు కోసం తాత్కాలిక క్రీడా మైదానం ఏర్పాటు చేయడం జరిగిందని దేవనూర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు అన్నారు. సోమవారం దేవనూరు గ్రామంలో యువతను దృష్టిలో పెట్టుకొని క్రీడా మైదానాన్ని ట్రాక్టర్ సహాయంతో చదును చేశారు. ఈ సందర్భంగా దేవనుర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు మాట్లాడుతూ... గత సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు పాఠశాల విద్యార్థులకు క్రీడ మైదానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ యువత శారీరక–మానసిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తాత్కాలిక క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మైదానంలో క్రికెట్,వాలీబాల్,కబడ్డీ వంటి క్రీడలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువత ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు స్నేహభావం,క్రమశిక్షణ పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో శాశ్వత క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామ యువకులు ముందుకు వచ్చి క్రీడ మైదానాన్ని స్వధినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో గ్రామ యువకులు వర్షం వ్యక్తం చేశారు.

## తాండూరు మున్సిపాల్టీలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురా వేస్తాం

- బుటకపు కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది
- తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాండూరు అభివృద్ధి కోసం 16వందల 80కోట్ల నిధులు తెచ్చాను
- 23వ వార్డులో కౌన్సిలర్‌గా గడ్డల పర్మిళ రవీందర్ గెలుస్తుంది
- తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వెల్లడి


పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న చెర్మన్ అభ్యర్థి నర్సింహులు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**తాండూరు,మేజర్ న్యూస్ (జనవరి 19):** తాండూరు మున్సిపాల్టీలో ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఎగురా వేస్తుంది అని,చెర్మన్ పీఠంతో పాటు అత్యధికంగా కౌన్సిలర్స్ స్థానాలను కైవసం చేసుకుంటుంది అని తాండూరు నియోజకవర్గం తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని 23వ వార్డు వాల్మీకి నగర్ కు చెందిన మాజీ కౌన్సిలర్ శ్రీమతి పర్మిళ రవీందర్ తోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు,పలువురు సోమవారం నాడు ఎంపీటీ హల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన పర్మిళ రవీందర్ తోపాటు పలువురిని మాజీ ఎమ్మెల్యే పైలెట్ అభినందించారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.... తాను తాజాగా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాండూరు ప్రాంతంలో పదహారు వందల 80 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేయడం జరిగింది అని అన్నారు. తన హయాంలోనే మంజూరైనా కోట్లాది రూపాయల నిధులను రద్దు చేయించి,వాటి స్థానంలోనే మళ్ళీ కొత్త మంజూరు తీసుకొని ఈ నిధులు నేను తెచ్చాను అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చెప్పుకుంటున్నారు అని మాజీ ఎమ్మెల్యే విమర్శలు చేశారు. తాండూరు ప్రాంతం పట్ల ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదు అని మొరం గుట్టలు,ఇసుక నిల్వలు ఖాళీ చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు దొరకక తన వెంట ఉన్న వారిని ఆ పార్టీలో చేర్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు అని ఏద్దేవా చేశారు. బుటకపు హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది అని,ఇప్పుడు మళ్ళీ దొంగ హామీలతో వస్తే ఎదురు తీరుగాలి అని అన్నారు. తాండూరుకు కొత్తగా మంజూరైనా 18 కోట్ల రూపాయలల్లో 15 కోట్లు జాతీయ హౌసింగ్ బ్యాంకు ద్వారా ఋణం కాగా మూడు కోట్లు మాత్రమే ప్రభుత్వం ఇచ్చింది అని అన్నారు. వాల్మీకి నగర్ కు చెందిన మాజీ కౌన్సిలర్ శ్రీమతి పర్మిళ రవీందర్ పార్టీలో చేరడం ఎంతో మంచి పరిణామం అని,ఆమె అధిక మెజార్టీతో కౌన్సిలర్ గా గెలుపొందడం ఖాయం అని అన్నారు. మాజీ కౌన్సిలర్ శ్రీమతి పర్మిళ రవీందర్ మాట్లాడుతూ.... తాను కౌన్సిలర్ గా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులు చేశాను అని,ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటా అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు రాజు గౌడ్, సాయిపూర్ కు చెందిన పట్లోళ్ల నర్సిములు,నరేందర్ గౌడ్,వరాల శ్రీనివాస్ రెడ్డి,రఘు,సలీం,వీరేందర్ రెడ్డి,రాజప్ప గౌడ్,శ్రీనివాస్ చారి,శకుంతల,శోభ రాణి,విజయలక్ష్మి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని పూలమాలలతో సన్మానం చేశారు.


సమావేశంకు వచ్చిన పార్టీ శ్రేణులు

## ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో గ్రామీణ ఒగ్గుడోలు గర్జన

### రిపబ్లిక్ డే పరేడ్ 2026కు ఎంపికైన 16మంది వికారాబాద్ జిల్లా కళాకారులు



యాలాల ,మేజర్ న్యూస్:(జనవరి19): తెలంగాణ రాష్ట్రానికి మరోసారి జాతీయ స్థాయిలో గర్వకారణంగా నిలిచే ఘట్టం ఇది. భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఢిల్లీ కర్తవ్యపథ్ వేదికగా నిర్వహించే 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు?2026లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఒగ్గుడోలు విన్యాసం కళా ప్రదర్శనకు అధికారికంగా ఎంపిక లభించింది. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ (ఖిఅజిఅఅ) ఆధ్వర్యంలో తెలంగాణ ఒగ్గుడోలు కళను జాతీయ వేదికపై ప్రతిష్టాత్మకంగా ప్రదర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జనగామ జిల్లా లింగాల గణపురం మండలం మాణిక్యపురం గ్రామానికి చెందిన ప్రఖ్యాత ఒగ్గు కళాకారుడు,ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ పురస్కార గ్రహీత డాక్టర్ ఒగ్గు రవి ఖిఅజిఅఅ ప్రత్యేక ఆహ్వానం పంపింది డా. ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 30 మంది కోడె ఒగ్గు కళాకారులతో కూడిన బృందం జనవరి 8వ తేదీన ఢిల్లీ చేరుకుంది. ఈ బృందంలో వికారాబాద్ జిల్లా యాలాల మండలం నుండి 6మంది కళాకారులు పగిడిపల్లి గ్రామనికి సాలేటి నరేష్,సాలేటి నరేందర్,జుంటిపల్లి నుండి నితిన్. మహేష్,జక్కేపల్లి,నవీన్ కుమార్,ఎన్కేపల్లి నుండి లక్ష్మప్పకు అవకాశం దక్కడం తెలంగాణ కళాజాతికి, ముఖ్యంగా వికారాబాద్ జిల్లా ఒగ్గు కళాకారుల సమాజానికి అపూర్వ గౌరవంగా నిలిచింది. ఈ నెల జనవరి 8వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఢిల్లీ కర్తవ్యపథ్‌లో కఠినమైన రిహార్సల్స్ నిర్వహించనున్నారు. అనంతరం జనవరి 26న,గౌరవ భారత రాష్ట్రపతి,భారత ప్రధాని సహా దేశ విదేశాల ప్రముఖుల సమక్షంలో,కోట్లాది మంది వీక్షించే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఈ ఒగ్గుడోలు విన్యాసం ప్రదర్శన ఇవ్వనున్నారు మండలం నుండి 6మంది ఎంపికపై జిల్లా ఒగ్గుబీర్ల కళాకారుల సంఘం సభ్యులు,సీనియర్ కళాకారులు,గ్రామ పెద్దలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ,తెలంగాణ గ్రామీణ సంస్కృతికి ఇది చారిత్రక ఘట్టమని కొనియాడారు. తరతరాలుగా వస్తున్న ఒగ్గుడోలు కళను జాతీయ వేదికపై నిలిపిన ఈ అవకాశం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని, గ్రామీణ జానపద కళల ప్రాభవాన్ని దేశమంతటికి చాటి చెప్పే ఈ ఒగ్గుడోలు విన్యాసం ప్రదర్శన,రాష్ట్రానికి మరోసారి జాతీయ గౌరవాన్ని తీసుకురానుందనే విశ్వాసం వ్యక్తమవుతోంది అన్నారు.

# తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 19): వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా సంబంధిత అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో జల జీవన్ మిషన్, జిల్లా నీటి మరియు పారిశుద్ధ్య మిషన్ కమిటీ సమన్వయ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఫిబ్రవరి ఒకటవ తేది నుండి 20 వ తేది వరకు సమ్మర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్, హర్ ఘర్ జల్, తదితర కార్యక్రమాలు తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఉద్దేశించినవని పేర్కొన్నారు. ఈ నెల మూడవ వారంలోగా ప్రతి మండలంలో ఒక ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలో గ్రామ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆయా గ్రామాలకు సంబంధించిన పూర్తి తాగునీటి సమాచారాన్ని ఈచి పంచాయతీ డాష్ బోర్డులో జనవరి 26 లోగా అప్లోడ్ చేసేలా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు లేనప్పటికీ సరఫరా లో ఆకస్మికంగా వచ్చే ఇబ్బందులను అప్పటికప్పుడు పరిష్కరించేలా ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. జిల్లాలో ఇప్పటికే ఉన్న వివిధ త్రాగునీటి పథకాలు, వాటి నిర్వహణ, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు పూర్తి అవగాహనతో పని చేస్తేనే కేంద్ర ప్రభుత్వం నుంచి అమలయ్యే వివిధ తాగునీటి పథకాలకు నిధులను పొందడం జరుగుతుందన్నారు. ఫలితంగా భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి పౌరుడికి అవసరమైన నీటి సరఫరా చేసేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు.ఈ సమావేశంలో రవి కుమార్ ఇ ఇ , మిషన్ భగీరథ, డి ఈఈలు ఆయా మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.





# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 19) మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ లక్ష్మి గార్డెన్ లో ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, మెప్మా పిడి వెంకట్ నారాయణ తో కలిసి పొదుపు సంఘాల సభ్యులకు94 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును, అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రుణాలతో వారి వ్యాపార విస్తరణ, స్వయం ఉపాధి పెంపకం కు తోడ్పాటునందించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక పథకాలను ప్రారంభించి వారి ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వానికి రాబోవు మున్సిపల్ఎన్నికలలో మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. గ్రామీణ మహిళ స్వయం సహాయక సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక, సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు ,అన్ని రంగాలలో మహిళలు ముందున్నారని మహిళల సహకారంతో నేఅభివృద్ధి సాధ్యమని ఆయన వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ శివారు లో25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు వివరించారు, గుర్రం గుట్ట కాలనీలోని డంపింగ్ యార్డ్ ను ఇండ్ల మధ్య నుండి తరలించి సమస్యను పరిష్కరిస్తారని, నిలిచిపోయిన జూనియర్ కాలేజ్ నిర్మాణ పనులను ప్రారంభించి వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. పట్టణంలోని ప్రతి కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, పట్టణ కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో గుర్రం కేశవులు, మానయ్య, శ్రీశైలం, రవి, శ్రీనివాస్ రెడ్డి, బాబా,మైసయ్య, శ్రీకాంత్, జగన్, ప్రసాద్, ఖాదర్, సురేష్ నాయక్, ఫరీద్, మహేష్, శంకర్, చుక్క వెంకటయ్య గౌడ్, అంబర్ సింగ్,కృష్ణనాయక్, కుమార్, నాసర్, అంజద్, జలాల్ ,మున్సిపల్ కమిషనర్ శంకర్, ఐకెపి సిబ్బంది, మండల మహిళా సమాఖ్య సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కమిషనర్ శ్రీజన బాధ్యతలు






మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 19)ః నార్సింగి సిర్కల్ 45లో మణికొండలో నూతనంగా ఏర్పాటుచేసిన జిహెచ్ఎంసి భవనంలో అదనపు కమిషనర్గా శ్రీజన పదవి భాద్యతలు చేపట్టారు. దీంతో పాటు కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి శేరిలింగంపల్లి సర్కిల్లో కూడా అదనపు కమిషనర్గా భాద్యతలు చేపట్టారు. అనంతరం జాయింట్ కమిషనర్గా గీతారాధిక, డైరెక్టర్ యుబిడిగా సుభద్రదేవి భాద్యతలు చేపట్టారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

## మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి



కందుకూరు, మేజర్న్యూస్ ( జనవరి 19): క్రీడలు స్నేహభావంతో పాటు, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని మండలంలోని కొత్తగూడలో క్రీకెట్ ప్రిమియర్ లీగ్ సీజన్-8 ముగింపు కార్యక్రమంలో గె లుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి బొక్క సురేందర్రెడ్డి 30 వేలు, రెండవ బహుమతి మాల్లారెడ్డి 20 వేలు,ట్రోపీలు సౌడపు శేఖర్ గౌడ్లు సంయుక్తంగా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత చెడు మార్గంలో వెళ్ళకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసాలు కలుగుతాయని తెలిపారు.గ్రామంలో క్రీడాకారులకు తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, జట్ల స్పాన్సర్లు, యువకులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులన్నీ త్వరగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

## ప్రజావాణికి 85 ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 19): పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులన్నీ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల నుండి ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... పరిష్కరించిన ఫిర్యాదులకు ఆన్లైన్లోనే ఎండార్స్ మెంట్ ఇవ్వాలని ,ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే పరిశీలించి క్షేత్రస్థాయి నుండి రిపోర్టు తెప్పించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజావాణి ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ప్రజావాణిలో ప్రత్యేకించి ఎప్పటికప్పుడే ఫిర్యాదుదారుకు సమాచారం చెప్పేలా అధికారులు ఉండాలని ఆదేశించారు.అధికారులందరూ ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు.జిల్లా లో మొత్తం 85 ఫిర్యాదు లు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కేపిఆర్ఐటిలో ఇన్నోవేషన్ అండ్ సోషల్ ఎంపవర్మెంట్ కార్యక్రమం ప్రారంభం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 19) :** ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఘణపూర్ కేపిఆర్ఐటి కళాశాలలో వి హబ్ తెలంగాణ అనుబంధంగా కేపిఆర్ఎస్ఈ, కేపిఆర్ ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ సోషల్ ఎంపవర్మెంట్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఇంపాక్ట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్‌షిప్ డైరెక్టర్ జాహిద్ అఖ్తర్ షేక్, ప్రోగ్రాం మేనేజర్ ఉహా సజ్జా, ఎస్.ఎం. తాజ్దార్ అలీ తాజ్ పాల్గొన్నారు. వారు తెలిపారు..ఈ కేంద్రం యువ పారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్ సెంటర్ గా మారి, స్టార్టప్ మెంటారింగ్, ఆవిష్కరణ మార్గదర్శనం, వ్యాపార అభివృద్ధి సహాయం అందిస్తుంది. మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి వి హబ్ మద్దతుతో ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని వారు గుర్తుచేశారు. కేపిఆర్ఈఎస్ డైరెక్టర్ కొమ్మూరి దివ్య శ్రీ, డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, కార్పొరేట్ రిలేషన్ డీన్ అనీష్ శ్రీవాస్తవ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్రం ద్వారా స్థానిక యువతకు వ్యాపార, ఆవిష్కరణ అవకాశాలు కల్పించబడతాయని నిర్వాహకులు తెలిపారు.

# పశువులు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 19):** పశువులు రోగాల బారిన పడకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంచార్జ్ పశువైద్యాధికారి పరమేశ్ అన్నారు. బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పాడి పశువులు రోగాల బారిన పడకుండా చూసుకోవాలని, పశువులకు కృత్రిమ గర్భాధారణ గురించి అవగాహన కల్పించారు. పశువులకు ఆడ దూడలు జన్మించే విధంఆ సెక్సాటెడ్ సెమెన్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమాదేవి నర్సిములు నాయుడు, ఉప సర్పంచ్ రత్నం, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు రామకృష్ణ, అనంతయ్య, హరిలాల్, మల్లేశ్, రాములు, గోపాల మిత్ర సూపర్‌వైజర్ కేశవులు, గోపాల మిత్రలు మహేశ్‌కుమార్, విశ్వనాథం, వెంకటేశ్‌గౌడ్, బాల్‌రాజ్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

# రూ.40 కోట్ల నిధులతో మేడ్చల్‌లో అభివృద్ధి సంబరం

- అలియాబాద్, మూడు చింతలపల్లిలో రూ. 30 కోట్ల పనులు
- ఎల్లంపేటలో రూ. 9.43 కోట్లు
- మూడు చింతలపల్లి, మేడ్చల్‌లో నూతన తహసీల్దార్
- జాయింట్ సబ్ రిజిస్ట్రార్ భవనాల ప్రారంభం
- 18,506 మంది మహిళలకు చీరలు
- రూ. 2.33 కోట్ల వడ్డీలేని రుణాలు
- సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మాట్లాడుతున్న మహేందర్ రెడ్డి



కుట్టు మిషన్ల పంపిణీ



సమావేశంలో పాల్గొన్న లబ్ధిదారులు,కాంగ్రేస్ పార్టీ శ్రేణులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ మేడ్చల్, శామిర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి19):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలుసమాంతరంగా కొనసాగుతున్నాయని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అలియాబాద్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

**ఇందిరా మహిళా శక్తికి పెద్దపీట:**

ఇందిరమ్మ శ్రీశక్తి సంఘాలకు చెందిన 18,506 మంది మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. అలియాబాద్‌లో 5,258, ఎంసీ పల్లిలో 6,592, ఎల్లంపల్లిలో 6,656 మంది మహిళలు లబ్ధి పొందారు. మహిళల ఆత్మగౌరవం, సామాజిక బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**వడ్డీలేని రుణాలతో మహిళల ఆర్థిక స్వావలంబన:**

గతంలో అలియాబాద్ మున్సిపల్ పరిధిలో మహిళా సంఘాలకు రూ. 2 కోట్ల 33 లక్షల వడ్డీలేని రుణాలు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని, రానున్న మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కోటాలో పోటీ చేసి రాజకీయ నాయకత్వంలోకి రావాలని ఆకాంక్షించారు.

**మైనార్టీల ఉపాధికి కుట్టు మిషన్లు:**

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, మేడ్చల్ జిల్లాలో రూ. 45 లక్షల నిధులతో 900 మంది మైనారిటీ నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉపాధి అవకాశాలు పెంచడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధ్యమని అన్నారు.

**రూ. 40 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం:**

మేడ్చల్ నియోజకవర్గంలో మొత్తం రూ. 40 కోట్ల నిధులతో మూడు మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

**ఎల్లంపేట మున్సిపాలిటీ:** రూ. 9 కోట్ల 43 లక్షలు
అలియాబాద్: రూ. 15 కోట్లు
మూడు చింతలపల్లి: రూ. 15 కోట్లుఈ పనులు పూర్తైతే మౌలిక వసతులు మరింత మెరుగవుతాయని తెలిపారు.

**ప్రభుత్వ భవనాల ప్రారంభం:**

స్వచ్ఛంద సంస్థ నిర్మించిన మూడు చింతలపల్లి ఎమ్మార్వో కార్యాలయ నూతన భవనాన్ని, అలాగే మేడ్చల్ మండల తహసీల్దార్ – జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రభుత్వ చీఫ్ విప్ ప్రారంభించారు. నూతన ఎమ్మార్వో కార్యాలయం ప్రారంభంతో భూ సంబంధిత సేవలు ప్రజలకు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలనా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, పేదల జీవనోన్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తూ మేడ్చల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,కీసర ఆర్డీవో రాజేష్, డిప్యూటీ కలెక్టర్ మోక్షిత, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, జెడ్పీ మాజీ చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్,ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి,గోన మహేందర్ రెడ్డి, మూడు చింతలపల్లి ఎమ్మార్వో ఇద్రీస్, మేడ్చల్ ఎమ్మార్వో భూపాల్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ, జిల్లా డీఆర్‌డీవో సాంబశివరావు, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలుగో తరగతి ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 19):** జిల్లా క లెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో సోమవారం నాడు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నాలుగో తరగతి ఉద్యోగుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర్(రెవెన్యూ) రాజేశ్వరి, సుధీర్ (లోకల్ బాడీ), జిల్లా రెవెన్యూ అధికారి మంగి లాల్, డి.ఆర్.డి.ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎఓ పర్వీన్ ఖాతున్, కలెక్టరేట్ రెవిన్యూ శాఖ సిబ్బంది, టిఎన్‌జివోస్ ప్రెసిడెంట్,సెక్రటరీ, వికారాబాద్ జిల్లా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, మరియు కార్యదర్శులు, ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శులు, సహాయ అధ్యక్షులు, కార్య నిర్వాహక కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులు, మరియు కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం
20 జనవరి 2026

# చేవెళ్లలో మంచి వాతావరణం చెడగొట్టొద్దు



▶▶ ఎమ్మెల్యేపై భీంభరత్ చేసిన వ్యాఖ్యలు సరికాదు
▶▶ అందరిని కలుపుకుని పనిచేస్తున్న ఎమ్మెల్యే ▶▶ చించల్‌పేట చిచ్చును నియోజకవర్గానికి అంటించొద్దు ▶▶ కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) : చేవెళ్ల నియోజకవర్గం రెండేళ్ల నుంచి ప్రశాంతంగా ఉందని, ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీలో కొత్త,పాత అని తేడా లేకుండా అందరిని కలుపుకుని పని చేస్తున్నారని, భీంభరత్ నియోజకవర్గంలో గందరగోళం సృష్టించడం సరికాదని మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్‌చైర్మెన్ గడ్డమీది పెంటయ్య, బ్యాగరి రాములు, చేవెళ్ల, ముడిమ్యాల సోసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, ముడిమ్యాల మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్ మండిపడ్డారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.... పామెన భీంభరత్ ఎమ్మెల్యే కాలె యాదయ్యను చేవెళ్ల నియోజకవర్గంలో తిరగనీవ్వమని వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు మానుకోవాలని సూచించారు. గతంలో ఎమ్మెల్యేపై జరిగిన సంఘటనలు పునరావృతం చేస్తామని హెచ్చరికలు చేయడం సరికాదన్నారు. తాము వ్యక్తుల కోసం కాదని పార్టీ కోసం పనిచేస్తున్నామని, గుండారాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో మంచి రాజకీయ వాతావరణం ఉందని, ఆ వాతావరణాన్ని పాడుచెయొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తామని, దొంగలకు పనిచేయమన్నారు. ఎమ్మెల్యే కొత్త,పాత బేధం చూపడం లేదన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీ కోసం పనిచేస్తే స్వాగతిస్తామన్నారు. మంచిగా ఉండి పదవి తెచ్చుకోవాలని, అందరం మద్దతు తెలుపుతామన్నారు. ఎమ్మెల్యేపై మరోమారు నోరుపారేసుకోవద్దన్నారు. చించల్‌పేట్‌లో జరిగిన సంఘటన గ్రామంలో చూసుకుంటారని, భూతద్దాంతో పెద్దగా చేసి నియోజకవర్గానికి అంటించొద్దన్నారు. మీకోసం ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డామని, వారిని ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీలో 18వార్డులను గెలుపే లక్ష్యంగా అందరూ ఐక్యమత్యంలో పనిచేయాలని తెలిపారు. ఈసమావేశంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, సోసైటి మాజీ డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచులు రమేష్‌గౌడ్, జహంగీర్, సీనియర్ నాయకులు కాసుల రాముగౌడ్, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, డైరెక్టర్లు జనార్ధన్, హనీఫ్, నాయకులు మాణిక్యం,కుమార్ తదితరులు ఉన్నారు.

# బుల్కాపూర్ నాలాను కబ్జా చేసిన ఖానాపూర్ మాజీ సర్పంచ్

## కబ్జా చెర నుండి నాలాను కాపాడాలని తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసిన గ్రామస్తులు



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 19) గండిపేట్ మండల పరిధిలో భూముల ధరలు కోట్లల్లో ఉండడంతో. కబ్జారాయుళ్లు రోజురోజుకీ రెచ్చిపోతున్నారు. ప్రతినిత్యం అధికారులు ప్రభుత్వ స్థలాలను చెరువులను నాలాలను కబ్జా కు గురికాకుండా పరిరక్షిస్తున్నప్పటికీ. కొంతమంది తమ రాజకీయ పలుకుబడితో కబ్జాల పర్వం కొనసాగిస్తున్నారు. గండిపేట్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ ఖానాపూర్ ప్రధాన రహదారిపై ఉన్న బుల్కాపూర్ నాలాపై నిర్మాణం చేపడుతున్నారు. గతంలో సైతం తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి నాలాపై నిర్మాణం చేపడుతున్న సమయంలో. అప్పటి తాసిల్దార్ కూల్చివేతలు చేపట్టారు. తాజాగా ఖానాపూర్ మాజీ సర్పంచ్ రామేశ్వరం నరసింహ నాలాపై నిర్మాణాము పునః ప్రారంభించినట్లు గ్రామస్తులు గండిపేట్ మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖానాపూర్ నుండి శంకర్ పల్లి ప్రధాన రోడ్డు మార్గానికి ఆనుకొని ఉన్న బుల్కాపూర్ నాలను ఖానాపూర్ మాజీ సర్పంచ్ కబ్జా చేసే నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. కబ్జా చెర నుండి నాలాను కాపాడాలని తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ గండయ్య, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపులి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిలకలగూడా పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి రక్షిత కె. మూర్తి (ఐపిఎస్)




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ జోన్ డిసిపి రక్షిత కె. మూర్తి, ఐపిఎస్ చిలకలగూడ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. డివిజన్లోని అన్ని పట్రో కార్లు, బ్లూకోల్ట్స్ వాహనాలను పరిశీలించి, ఏడీ డ్రిల్ కిట్‌కు సంబంధించిన వస్తువులను తనిఖీ చేశారు. ట్యాబ్స్‌ను, వాహనాల స్థితిని, పాపిలాన్ పరికరాలను చెక్ చేశారు. గ్రేవ్ క్రైమ్ సీడీ ఫైళ్లు మరియు రౌడీ షీటర్ల రికార్డులను కూడా పరిశీలించారు. అలాగే అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి తగిన సూచనలు ఇచ్చారు. సిబ్బంది ఎలాంటి అవినీతి కార్యకలాపాలలో పాల్గొనకూడదని హెచ్చరించారు. సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాచార వ్యవస్థను మెరుగుపరచాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలని, కమ్యూనిటీ సమస్యలను పరిష్కరించి ప్రజల మెప్పును పొందాలని, 100 డయల్ కాల్ గాని, ఇతర సమస్యలు ప్రజల నుంచి వచ్చినప్పుడు వెంటనే స్పందించాలని వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పిటీషనర్‌తో మర్యాదగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో కె. శశాంక్ రెడ్డి, ఏసీపీ, చిలకల గూడా, బి. అనుదీప్, ఎస్‌హెచ్‌ఓ, చిలకలగూడా, ఎల్. మధు బాబు, డిఐ, చిలకలగూడా మరియు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కడ్తాల్ సర్పంచ్‌కు ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఘనసత్కారం




కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 19): కడ్తాల్ సర్పంచ్ రాయికంటి భిక్షపతికి సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సుజాతనాయక్ ఆధ్వర్యంలో ఘనసత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కడ్తాల్ పంచాయతి కార్యదర్శి అల్లాజీ, ఎంపిఓ లాలయ్య, పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ సహాయ ఇంజనీర్ దార్ల పరమేష్‌తో కలిసి ఎంపిడిఓ సుజాతనాయక్ కడ్తాల్ సర్పంచ్ బిక్షపతిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ, అభి వృద్ధి పథకాలను అర్హులందరికి చేరేలా సర్పంచ్, పాలకవర్గసభ్యులంతా అధి కారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటుకు గురై ఆటోడ్రైవర్ మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 19): కడ్తాల్ మండలం వాసుదేవ్‌పూర్ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ మూడావత్ గోపాల్ (44) ఆదివారం గుండెపోటుకు గురై హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన గోపాల్ మృతితో వాసుదేవ్‌పూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు విషయం తెలుసుకున్న వాసుదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ పాత్లావతీ నరేందర్‌నాయక్, ఉపసర్పంచ్, గ్రామ నాయకులు గోపాల్ మృతిపట్ల తీవ్ర దిగ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబీకులను పరామర్శించి రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుడు గోపాల్‌కు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నరేందర్‌నాయక్ మాట్లాడుతూ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన మూడావత్ గోపాల్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకునేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి తగిన న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. గోపాల్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసినవారిలో వాసుదేవ్‌పూర్ గ్రామపంచాయతి పాలకవర్గసభ్యులు, నాయకులు ఉన్నారు.

# నవ వధువు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 19):పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఓమర్ కాలనీలో ఓ నవ వధువు అదృశ్యమైంది. బాలాపూర్ మండలం, ఓమర్ కాలనీకి చెందిన షేక్ జమీర్ కు నెల క్రితం అబూద్ సాది కుమార్తె అయిన, ఖతీజా సాది(19)తో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. ఈనెల 18న మధ్యాహ్నం 3గంటలకు జమీర్ తల్లి సబీరా బేగం, అతని వదిన అంజుమ్, అతని భార్య ఖతీజ సాది కలిసి పహాడీ షరీఫ్ దర్గాకు వెళ్లారు. సాయంత్రం సుమారు 5 గంటలకు అతని తల్లి అతనికి ఫోన్ చేసి, తన భార్య దర్గా నుండి కనిపించకుండా పోయిందని తెలియజేసింది. అతను వెంటనే దర్గాకు వెళ్లి తన భార్య గురించి విచారించాడు. అతని తల్లి, వదిన, భార్య ముగ్గురు కలిసి దర్గా పైకి వెళ్లారని, దర్గా దర్శనం పూర్తయిన తర్వాత వారందరూ ఒకే చోట కూర్చున్నారని, ఆ సమయంలో అతని భార్య తన తల్లితో ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లిందని కానీ తిరిగి రాలేదని తెలిపారు. దీంతో తన భార్య గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో జమీర్ పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కొంగర కలాన్ కలెక్టర్ కార్యాలయానికి వాటర్ ఫిల్టర్ వితరణ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః స్వర్గీయ కనకంటి అభిలాష్ జ్ఞాపకార్థం వారి తండ్రి కనకంటి రమేష్ కొంగర కలాన్‌లోని కలెక్టర్ కార్యాలయానికి వాటర్ ఫిల్టర్ అందజేశారు. ఈ మేరకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీల్ నాతాని చేతుల మీదుగా వారు దానిని ప్రారంభించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నాతోటి సిబ్బంది కి ఉపయోగపడుతుందన్న సంకల్పంతో వాటర్ ఫిల్టర్‌ను వితరణ చేసినట్లు ఈ సందర్భంగా కనకంటి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో భూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# సంప్రదాయ కూచిపూడికి సరికొత్త శోభ-క్రితిష రెడ్డి

## రవీంద్రభారతిలో ప్రశంసలు అందుకున్న చంద్రా రెడ్డి మనుమరాలు



**కీసర,మేజర్‌న్యూస్(జనవరి 19):** భారతీయ సంప్రదాయ కళలను చిన్ననాటి నుంచే అభ్యసించడం వల్ల పిల్లల్లో క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి అన్నారు.రవీంద్రభారతిలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో ఆయన మనుమరాలు క్రితిష రెడ్డి పాల్గొని తన నాట్య ప్రతిభతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. శా య నాట్యానికి అనుగుణంగా లయబద్ధమైన అడుగులు, సున్నితమైన హావభావాలతో సాగిన ఆమె ప్రదర్శనకు సభ కరతాళధ్వనులతో మార్మోగింది.చిన్న వయసులోనే నృత్య కళపై ఆసక్తి పెంచుకుని, నిరంతర సాధనతో క్రితిష రెడ్డి ప్రతిభను చాటుకుందని కళాప్రియులు ప్రశంసించారు. వేదికపై ఆమె చూపిన ఆత్మవిశ్వాసం, భావప్రకటన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలను సూచించిందని తెలిపారు.ఈ సందర్భంగా చంద్రా రెడ్డి మాట్లాడుతూ...., కూచిపూడి వంటి శాస్త్రీయ నృత్యాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ఈ రంగంలో క్రితిష రెడ్డి మరింత సాధనతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని ఆకాంక్షించారు. సంప్రదాయ కళలకు ఇలాంటి వేదికలు అందుబాటులో ఉండటం ద్వారా సాంస్కృతిక విలువలు తరతరాలకు నిలిచిపోతాయని ఆయన అన్నారు.

# గ్రామ అభివృద్ధికి సేవకురాలిగా పనిచేస్తా

## చెల్లాపూర్ సర్పంచ్ సర్పంచ్ రోజా రమేష్



**దౌల్తాబాద్,మేజర్ న్యూస్(జనవరి 19):** మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ అల్లపురం రోజ రమేష్ అన్నారు. సోమవారం చెల్లాపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు.గ్రామంలో సమస్యల గురించి చర్చించారు. పంచాయతీ సిబ్బందితో వీధుల్లో పరిశుద్ధ పనులు ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రం చేయాలని చెత్తా చెదారం నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చెల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ రోజా రమేష్ తెలిపారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకుని రండి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.శ్యామప్ప.,మాజీ సర్పంచ్ శరణయ్య,హెచ్ఎమ్‌లు హనుమంతు,అమ్రా నాయక్,వార్డు సభ్యులు సి.వెంకటప్ప,అనిత, రాఘువేందర్,సుంకరి పకిరప్ప, రేనమ్మా,మహేష్,ఆర్.కృష్ణవేణి, మహేష్,పవన్,డి.కిష్టమ్మా, లక్ష్మప్ప,ఏబీఎన్ హన్మంతు,అంగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్స్,ఏఎన్ఎం మంజుల,ఏపీవో ఆంజనేయులు,పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్,మాజీ వార్డ్ మెంబర్ సుంకరి శ్రీనివాస్,కోలుముల రాజు, కుమ్మరి నర్సింహులు,గ్రామ ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసాంగీక కార్య క్రమాలకు అడ్డాగా ఫాంహౌజ్‌లు?

- నిఘా లోపంతో విచ్చల విడిగా అడ్డగోలు దందాలు.
- ఒక రాత్రీకి 15నుండి 20 వేలు.
- జూదం,మొదలు ఇ ష్టమున్న ఆట.

**మర్పల్లిమేజర్‌న్యూస్ (జనవరి19)** గతంలో నగరాలకే పరిమితమైనా ఫాంహౌజ్ ల దందాలు నేడు మారుమూల గ్రామాలలో సైతం రాజ్యమేలుతూ ఓ గదికి ఒక రోజుకు గాను 15 వేల నుండి 20 వేల వరకూ న్‌లైన్ బుకింగ్ చేసుకుని జూదం,మొదలు స్విమ్మింగ్,తో మొదలగు ఆటలు ఆడుకోవచ్చు, అనుమతి లేనిదే ఆ ఫాంహౌజ్‌ల లోపలకి అనుమతి ఉండదు. తప్పి ఎవ్వరైనా వెళ్ళారో అంతే కుక్కలతో వెంబడించడం,అవసరమైతే గుండాలతో దాడి చేయించడం కూడా జరుగుతుందనే కొన్ని ఆరోపనలున్నాయి.మర్పల్లి మండలంలోని బిల్‌కల కొంశట్‌పల్లి ,తుమ్మలపల్లి,దార్గులపల్లి,ఘణాపూరం, మొగిలి గుండ్ల,కుడుగుంటా,మర్పల్లి మొదలగు గ్రామాలలో ఫాంహౌజ్‌ల పేరుతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు విశ్వనీయా సమాచారం శని,ఆదివారములలో అయితే ఇక్కడ బుకింగ్‌కూడా దొరకనీ సంఘటనలు ఉన్నాయనీ కొందరు పేర్కోడం గమనార్హము, బుకింగ్ చేసుకుంటేచాలు, లోపల ఒకోక ఐటెమ్‌కు ఓ రేటు చొప్పునభిర్యాని, బిస్లరీ వాటర్,మందు, ఓ భూలోకా,స్వర్గమే లభిస్తుందనీ కొందరు పేర్కోనడం గమనార్హం.గత రెండు రోజుల క్రితమే రావులపల్లి,కుడుగుంట శివారులో గల ఓ ఫాంహౌజ్‌లో కొందరు తప్పతాగి ఓ వ్యక్తి అనుమాన స్పదంగా మృతికి కారణమైన సంఘటన విధితమే. పోలీసుల నిఘాలోపం,ఆయా గ్రామా పంచాయతీల అజమాయిషీ లేక పోవడం ఎవ్వరి ఫాంహౌజ్,ఎవ్వరు నిర్వాహిస్తున్నారు. అందులో ఏమేమి సంఘటనలు జరుగు తున్నాయనేది ఎవ్వరికి తెలియదు లోకల్ ఎవ్వరో ఒక్కరు స్థానికుని గేట్ కీపర్లుగా విధులు నిర్వయిస్తూ వారే సమాధానాలు చెప్పడం సరిపోతుంది.ఆన్‌లైన్‌బుకింగ్,సూపర్‌వైజర్లు ఎవ్వరో ఎక్కడుంటారో అందులో ఏమి జరుగుతుందో దేవుకెరుకనీ కొందరు పేర్కోంటున్నారు.గతంలో ఘణాపూరం ఫాంహౌజ్‌లో ఓ వ్యక్తి మఋతి చెంది శవం సైతం కుళ్లిపోయి గుర్తు పట్టలేనంతాగా మారింది విధితమే ఓ వ్యాపారం చేయాలంటే గ్రామ పంచాయతీ,సంబందిత అధికారుల లైసెన్సు పొంది వారు చేసే వ్యాపారాలు బోర్డు పై పెట్టివ్యాపారాలు చట్ట బద్దంగా చేసే వారు కాని నేడు ఈఫాం హౌజ్‌ల వ్యాపారాలు ఎమీటో ఎవ్వరికి అంతు పట్టడం లేదు వీటిపై అజమాయిషీ ఉండదా?అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు

- నాగారం గోపికృష్ణ కాలనీలో బీజేపీ శ్రేణుల ఘన స్వాగతం





కీసర,మేజర్‌న్యూస్( జనవరి 19) :నాగారం మున్సిపాలిటీ పరిధిలోని గోపికృష్ణ కాలనీకి మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యా సాగర్ రావు విచ్చేసి, బీజేపీ జాతీయ నాయకులు సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిని సోమవారం తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణను మర్యాదపూర్వకంగా పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.విద్యాసాగర్ రావు రాక సందర్భంగా బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్, మాజీ జెడ్పిటిసి మునగంటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం శ్యామసుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుధవారం లక్ష్మి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్తో పాటు మున్సిపల్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు నాయకులు, కార్యకర్తలతో కొద్దిసేపు మాట్లాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం సౌహార్ద్ర వాతావరణంలో ముగిసింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్యనారాయణ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి



- ప్రజావాణి అర్జీలకు జాప్యం వద్దు
- సత్వర పరిష్కారమే లక్ష్యం : డీఆర్ఓ హరిప్రియ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 19):** ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు వెంటనే అందజేసి, ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి జేఎల్బీ హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి డీఆర్ఓ మొత్తం 67 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ, ఎంతో వ్యయం, ప్రయాసలతో తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజలు ప్రజావాణికి వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అధికారులందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని, దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని సూచించారు.వివిధ శాఖలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన డీఆర్ఓ, దరఖాస్తులు అధికంగా పెండింగ్‌లో ఉన్న శాఖలు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సిబ్బందిని



కేటాయించాలని తెలిపారు. అదేవిధంగా, తిరస్కరించే దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను అర్జీదారులకు తప్పనిసరిగా స్పష్టంగా, వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు.స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు డీఆర్ఓ హరిప్రియ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.